నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
సోమవారం 29 ఏప్రిల్ 2024
పేజీలు 8

మెదక్


సంగారెడ్డి

సిద్దిపేట

మాయమాటలు నమ్మితే...
'బతుకులు అగం'
కృష్ణారెడ్డిపేట కార్నర్ మీటింగ్‌లో మంత్రి కొండా సురేఖ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మాయ మాటలు నమ్మితే.. మన బతుకులు అగమవుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ సూచించారు. మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో భాగంగా కిష్టారెడ్డిపేట దుర్గమ్మ గుడి సమీపంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి, అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీలు కల్లబొల్లి మాటల ద్వారా ఈ ఎన్నికలలో మన ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు.ఆ రెండు పార్టీలు ఒక్కటేనని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతోనే బయటకు వచ్చిన కేసీఆర్ టీవీలలో ఇంటర్వ్యూలు, యాత్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అదే అసెంబ్లీకి వచ్చి మంచి పనుల కోసం కాంగ్రెస్ ఆదేశాలు ఇవ్వవచ్చు కదా! అని ప్రశ్నించారు. ఒక్కసారి ఆలోచన చేసి, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వివరాలు 2లో

హనుమాన్ దేవాలయ
ప్రారంభోత్సవం
పాల్గొన్న ఎమ్మెల్యే

వివరాలు 2లో

ఈవీఎంల పనితీరుపై ఏఆర్ఓలకు నోడల్
అధికారులకు అవగాహన ఉండాలి
జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు.
పీఆర్వోలు నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారులకు ఈవీఎంల కమిషన్ పై శిక్షణ కార్యక్రమం

DISTRICT ELECTION OFFICE

వివరాలు 4లో

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా...
సోషల్ మీడియా పై నిఘా

- ఇతరుల గురించి అనుచిత పోస్టింగ్ లు పెడితే చర్యలు
- మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షణ
- జిల్లా ఎస్.పి డా..బి.బాలస్వామి ఐ.పి.ఎస్.

వివరాలు 8లో

హనుమాన్ దేవాలయ ప్రారంభోత్సవం

మొదటిపేజీ తరువాయి...

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మాండల్ మునిగేపల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయస్వామి గుడి యొక్క శిఖర పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసి హారతి తీసుకొని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు జింకల వెంకటేశం గ్రామ పెద్దలు భక్తులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

మాయమాటలు నమ్మితే...

'బతుకులు అగం'

మొదటిపేజీ తరువాయి...

ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించండి..

ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

పార్లమెంట్ ఎన్నికలలో తనను భారీ మెజారిటీతో గెలిపించి ప్రజా సేవ చేసే భాగ్యం కల్పించాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కృష్ణారెడ్డి పేట కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ హయంలోనే మెదక్ ప్రాంతం అభివృద్ధి జరిగిందన్నారు. అలాగే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడి పేదలకు ఇండ్లు, భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అమలవుతున్న గ్యారెంటీలతో పేదలకు మేలు జరుగుతుందన్నారు. తనను గెలిపిస్తే యువతకు ఉపాధి చూపడంతో పాటు ఈ ప్రాంతానికి ఎంపీ రాష్ట్ర ప్రభుత్వ నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాగా బీరంగూడ గుట్ట నుండి రోడ్ షో ద్వారా బయలుదేరి కృష్ణారెడ్డిపేటకు చేరుకున్న మంత్రివర్యులు కొండా సురేఖ, ఎంపీ అభ్యర్థి నీలం మధు, డిసిసి అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ లకు స్థానిక నేతలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో

నరసింహారెడ్డి, బీరంగూడ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ఛైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, అమీన్ పూర్ మండల అధ్యక్షులు దొంతి అశోక్,మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

బిజెపి మండల ఉపాధ్యక్షులు శివారెడ్డి

కొమురవెల్లి / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బిజెపి మండల ఉపాధ్యక్షుడు వంగా శివారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మర్రి ముచ్చాలలో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన లో గడ్డి నుంచి మొదలు పెడితే బొగ్గు దాకా కుంభకోణాలకు పాల్పడి లక్షల కోట్ల దేశ సంపదను కాంగ్రెస్ నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. సామాన్య ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలే దూరం పెట్టారని అన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఓట్ల కోసం కనపడ్డ దేవుళ్ళ మీద ఒట్టు వేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారికి ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్ర సంపద దోచుకున్న కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్తుందని, బి ఆర్ ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లం కిష్టయ్య,పిన్నింటి ముకుందరెడ్డి, వంగాబాపురెడ్డి, ఉదకంస్వామి ,చింతలశ్రీరామ్, తలారినాగరాజు, శ్రీనివాస చారి,వంగా నర్సిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

పుల్కల్‌లో ఘనంగా బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవ జాతర బోనాలు

పుల్కల్ మేజర్ న్యూస్; మండల కేంద్రంలోని పుల్కల్ లో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి శనివారం గంగకు పోయి ఆదివారం రోజున బీరప్పకు బోనాలు ఊరేగింపుగా ఘనంగా తీశారు గ్రామంలోని ఆడపడుచులు బయట గ్రామంలో ఉన్న ఆడపడుచులు వందల మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ఓ పండుగ వాతావరణంలో జరిగిన ఈ గొప్ప కార్యక్రమము బోనాల ఊరేగింపు తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .రెండవ తేదీ గురువారం వరకు జాతర కార్యక్రమాలు ఘనంగా జరుగుతుందని గోపాలకృష్ణ కూర్మ సంఘం వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు అందరూ సోమవారం జరిగే కళ్యాణానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైభవంగా జరుపు కల్యాణమును తిలకించి విజయవంతం చేయగలరని తీర్థ ప్రసాదమును స్వీకరించగలరని బీరప్ప భక్తులు కోరుతున్నారు.

వివాహ వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల్ బోరంచ గ్రామానికి చెందిన కొత్త గొల్ల భాగయ్య కూమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప డీలర్ అశోక్ మాజీ సర్పంచ్ విట్టల్ రావు పాటిల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజు అఖిల్ రెడ్డి మల్లేశం కురుమ సంఘం మండల ఉపాధ్యక్షులు బీరప్ప వెంకన్న నర్సిములు రవీందర్ బంధుమిత్రులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చేగుంట మేజర్ న్యూస్ :-ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి కారు ఢీ కొట్టగా వాహనంపై నుండి రోడ్డుపై పడిన వ్యక్తి పై నుండి కంటైనర్ లారీ వెళ్ళగా అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం చేగుంట మండలం కర్నాల్ పల్లి ఎల్లమ్మ దేవాలయం సమీపంలో జరిగింది. చేగుంట ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం చేగుంట గ్రామానికి చెందిన బాలరాజు తన నూతన ద్విచక్ర వాహనానికి ఎల్లమ్మ దేవాలయం వద్ద పూజ చేయించుకుని, తిరిగి చేగుంట కు వస్తుండగా ,వెనక నుండి వచ్చిన కారు ఢీ కొట్టింది. దాంతో ద్విచక్ర వాహనం ఎడమవైపు పడిపోగా వాహనంపై ఉన్న బాలరాజు కుడి వైపు పడిపోయాడు. అదే సమయంలో చేగుంట వైపు నుండి గజ్వేల్ కు వెళ్లుతున్న కంటైనర్ లారీ అతని పైనుండి వెళ్ళింది. దాంతో బాలరాజు (48) అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చేగుంట ఎస్సై బాలరాజు సంఘటన స్థలానికి చేరుకొని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

LOST OF DOCUMENTS

I, ADEPU VISWA REKHA D/o. A.N. YADAGIRI(Late). R/o. H.No. 5-87, Chegunta(V) and Mandal, Medak Dist., T.S.-502255, have lost my Original link documents vide regd Doc No. 5607/2014, 1977/2008 & 4641/2006, Reg at SRO Sangareddy, while travelling from Rudraram to Patancheru on Bike for Xerox of Original deeds. If anybody found please contact Cell No **7989266263.**

మెరుగైన వైద్య సేవలకు కేరాఫ్ అడ్రస్ రాందేవ్ హాస్పిటల్

- చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం
- జబ్బులు దరిచేయకుండా పిల్లలకు తల్లిదండ్రులకు అవగాహన
- తీసుకోవాల్సిన జాగ్రత్తలు చికిత్సలపై అవగాహన
- వైద్య శిబిరంలో 600 మంది పిల్లలు హాజరయ్యారు: డాక్టర్ యోబు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: నిరుపేదలకు సేవలందిస్తూ సమాజ అభివృాఎద్ధిలో భాగమౌతూ, సమాజానికి సేవలు అందించడంలో రాందేవ్ రావు ఆస్పత్రి నిరంతరం కృాఎషి చేస్తుందని రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం కూకట్ పల్లిలో గల రాందేవ్ రావు హాస్పిటల్ లో చిన్న పిల్లలకు సంబంధించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ సమాజానికి సేవా తత్పరతతో ఏర్పాటైన రాందేవ్ రావు హాస్పిటల్ నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ వారి అభిమానాన్ని చురగొంటుందని అన్నారు. జబ్బులు దరి చేరకుండా కాలానికి అనుగుణంగా వాతావరణ మార్పులతో జాగ్రత్త ఉండాల్సిన అవసరం ఉందని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. చిన్నపిల్లలకి వచ్చే వ్యాధుల గురించి, కాలానికి అనుగుణంగా వచ్చే వాతావరణంలో మార్పుల గురించి అవగాహన కల్పించారు. రోగాలపై అవగాహన కల్పించడంతోపాటు సమస్యలు ఉన్న పిల్లలకి వైద్య శిబిరంలో చికిత్సలు చేశారు. హెచ్పివి వ్యాక్సిన్ గురించి 9 నుండి 15 సంవత్సరాలు లోపు పిల్లలందరికీ. పిల్లల రోగాలపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కే కమలాకర్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి భవాని దివ్య, డాక్టర్ విజయనంద్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 600 మంది పిల్లలు పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో డాక్టర్ జుబేరి అహ్మద్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ కే కృాఎష్ణ, డాక్టర్ పింకీ, డాక్టర్ సాగరిక, డాక్టర్ భాను ప్రకాష్, రూస్మాట్ మేనేజర్ ఎం కల్పన, జి రణదీప్ హెచ్ఆర్సి ఐ నిపుణులు పాల్గొన్నారు.

పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి : డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

జవహర్ నగర్, మేజర్న్యూస్ః కాంగ్రెస్ లోకసభ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పోరేషన్‌లోని 8వడివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈసందర్బంగా డిప్యూటి మేయర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పేదప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారన్నారు. లోకసభ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, దేశం మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపానారు. అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. జవహర్‌నగర్ ఆదర్శ కార్పోరేషన్‌గా తయారుకావాలంటే చెయి గుర్తుకు ఓటు వేసి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని భారీ మేజార్టితో గెలిపించాలన్నారు.

ఈకార్యక్రమంలో నాయకురాళ్లు మౌనికరెడ్డి, రావుల పల్లి వసంత, ధనమ్మ, భారతి, రజిత, మహిళలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలు పక్కా అమలు

మోడీ గ్యారెంటీ అంటే మరొకసారి ప్రజలను మోసం చేయడం గ్యారంటీ.. బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించడం ఖాయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని ఇందిరా నగర్, ఎన్టీఆర్ నగర్ లలో డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ పాదయాత్ర నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ లోని డా. సర్వేపల్లి రాధా కృాఎష్ణన్ పార్క్ లో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం భరత్ నగర్ లోని వెజిటల్ మార్కెట్ లో డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. బాలాజీ నగర్ డివిజన్ లోని రెయిన్ బో విస్టా అసోసియేషన్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని అనంతరం కూకట్ పల్లి డివిజన్ లో గొట్టిముక్కల దేశాల్, బీమ్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ , నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా బండి రమేష్ మాట్లాడుతూ పట్నం సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే నియోజకవర్గానికి అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలను అత్యధికంగా నిధులను తీసుకుని వస్తారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని తిరిగి గెలిపించి అధిష్టానం వద్ద

రేవంత్ రెడ్డి ప్రతిష్టను మరింత పెరిగేలా ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్బంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించడం ద్వారా పార్లమెంట్ నియోజకవర్గ అభివృాఎద్ధి సులభతరం అవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పట్నం సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీలకు బుద్ధి చెప్తాం

-మాదిగ ఉప కులాల ఫ్రంట్.

కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి దాన నాగేందర్ కే తమ సంపూర్ణ మద్దతు.

సోమాజిగూడ/మేజర్ న్యూస్:వర్గీకరణ పేరుతో దళితుల మధ్య, మత విద్వేషాలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న పార్టీలకు తగిన విధంగా బుద్ధి చెబుతామని మాదిగ ఉపకులాల ఫండ్ స్పష్టం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్రంట్ నాయకులు ఇటుక రాజు మాదిగ, జన్ను కనకరాజు మాదిగ చింతల రాజలింగం లు మాట్లాడారు. పాలనను గాలికి వదిలేసిన బిజెపి పార్టీ మత విద్వేషాలతో ప్రజల సమస్యలపై చర్చ జరగకుండా చూస్తుందని విమర్శించారు. ఆకలి సూచిలో దేశం 111 వ స్థానంలో ఉందని అన్నారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం దేశాన్ని పట్టిపీడిస్తున్నా పట్టించుకునే బిజెపి పార్టీ వర్గీకరణ పేరుతో దళిత సమాజాన్ని పూర్తిగా విభజించాలని చూస్తుందని అన్నారు. వర్గీకరణ అంశం దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఉండగా తాము చేస్తామని పదేళ్ళుగా మోసం చేస్తూ వస్తున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా దళితులపై దాడులు చేస్తూ, దళిత యువకులను హత్య చేస్తున్న పార్టీ తామే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామంటే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. ఈ నేపథ్యంలోనే దేశంలో జరుగుతున్న వివక్ష, అనాగరిక చర్యలు, పెరుగుతున్న ఆకలి చావులు, నిరుద్యోగం తదితర అంశాలపై ప్రజల్లో విస్తృాఎత చైతన్యం కలిగించి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృాఎషి చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న కిషన్ రెడ్డి కి డిపాజిట్ కూడా రాకుండా అడ్డుకుంటామని అన్నారు. చింతల రాజలింగం బుడగ జంగం, తెలంగాణ ఎస్సీ 57 ఉప కులాల ఐక్య వేదిక అధ్యక్షుడు , ఎమ్మార్పీఎస్ నాయకుడు శివ మాదిగ తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

గల్లి గల్లిలో హెూరెత్తిన గులాబీ ప్రచారం

కాప్రా, మేజర్ న్యూస్. మల్కాజిగిరి పార్లమెంటు భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ లోని జై జవాన్ కాలనీలో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ,డివిజన్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రహీం, శిరీష, మనేమ్మ, పద్మ, శ్రావణ్, రాములు, యాదగిరి, రమా తులసి, మురళి పంతులు, శోబా రాణి, గోలి శ్రీను, చిన్నారావు, కుమార స్వామి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా, మేజర్ న్యూస్.. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో ఆదివారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పార్టీ శ్రేణులతో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరుకుక్ మండల బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

మర్కుకు మేజర్ న్యూస్ : వరదరాజుపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ 4 అవార్డు మెంబర్ సాధనమైన కైలాసం మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బ్రహ్మానందరెడ్డి తో పాటు సుమారు 30 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు వరదరాజపురం గ్రామ శాఖ అధ్యక్షులు కిష్టయ్య ఆధ్వర్యంలో అదివారం సిద్దిపేట డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి గజ్వేల్ నివాసంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు పథకాలను చూసి ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు మెదక్ కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీఅభ్యర్థి నీలం మధు మధుకు అండగా మా వంతు కృషి చేసి అభ్యర్థిని గెలిపించుకోవడంలో తోడ్పడతామన్నారు ఈ కార్యక్రమంలో మర్కుక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండా కనకయ్య గౌడ్ జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి జగదేవ్పూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంటేరు నరేందర్ రెడ్డి ధర్మారం మల్లేశం యాదవ్ వరదరాజు పూర్ గ్రామ యువజన భాగం అధ్యక్షుడు అంత ప్రభాకర్ కాంగ్రెస్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఈవీఎంల పనితీరుపై ఏఆర్ఓలకు నోడల్ అధికారులకు అవగాహన ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు.

వీఆర్వోలు నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారులకు ఈవీఎంల కమిషన్ పై శిక్షణ కార్యక్రమం

DISTRICT ELECTION OFFIC

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈవీఎంల పనితీరుపై ఏఆర్వోలు, నోడల్ అధికారులు, తహసిల్దార్లు, సెక్టోరియల్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లకు కనీస అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.ఆదివారం పోతిరెడ్డిపల్లి చౌరస్తా సమీపంలోని పీఎస్ఆర్ గార్డెన్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని, సంగారెడ్డి , కామారెడ్డి జిల్లాల ఏఆర్వోలు తాసిల్దార్ లో నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారులు మాస్టర్ ట్రైనర్లు లకు ఈవీఎంల కమిషనింగ్ పై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈవీఎం, వివి ప్యాట్ ల తరచూ వచ్చే సమస్యలు వాటిని ఎలా పరిష్కరించాలి అన్న అంశాలపై నిపుణులు ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పనితీరుపై కనీస అవగాహన అది ఎన్నికల అధికారులు కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో మాస్టర్ ట్రై?నర్లు మే నెల1,2,7 ,8 తేదీలలో రెండు విడుతలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ యంత్రాంగం ఈవీఎం, వివి ప్యాట్ ల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు వీలుగా అధికారులకు ఈవీఎంల పనితీరుపై తరచూ వచ్చే సమస్యలపై శిక్షణ ఉపయోగ పడుతుందని ఆమె అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలోని పది మంది ఏ ఆర్ ఓ లు ట్రైనింగ్ నోడల్ అధికారులు రెండు జిల్లాలను తహసీల్దారులు 205 మంది సెక్టోరియల్ అధికారులు, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు చెందిన 55 మంది మాస్టర్ ట్రైనర్లు, ఏ ఎల్ ఎం టి లు పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి రామాచారి, ఆర్ డి ఓ లు రాజు, పాండు, వసంత కుమారి, అశోక చక్రవర్తి , నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

యువ న్యాయ్ కరపత్రం విడుదల చేసిన ఎన్.యస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మెదక్ జిల్లా ఎన్.యస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ యువ న్యాయ్ కరపత్రాన్ని విడుదల చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మెదక్ జిల్లా ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ పార్లమెంట్ ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ మహోబాత్ దుకాణ్ కార్యక్రమం కోసం చర్చించడం జరిగింది మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు కోసం ఎన్ ఎస్ యు ఐ సైనికుల్లా పనిచేసి ఎంపీ అభ్యర్థినీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్ ఎస్ యు ఐ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ప్రభులింగం, వివిధ మండలాల అధ్యక్షులు నితీష్, ప్రశాంత్,రవితేజ,సాయి, యాదుల్,నరేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల దాహార్తి తీర్చిన జై శ్రీరామ్ యువజన సంఘం సభ్యులు

అల్లాదుర్గం, మేజర్ న్యూస్: బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన అల్లాదుర్గం లోని శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో బేతాళ స్వామి జాతరకు వచ్చే భక్తులకు రాగి జావా (అంబలి) తో దాహార్తి తీర్చారు. ఆదివారం బేతాళ స్వామి జాతరలో ప్రధాన ఘట్టమైన ఎడ్ల బండ్ల ప్రదక్షిణ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు ఎండలో హాజరవుతారనే ఉద్దేశంతో వారి దాహార్తి నీ తీర్చేందుకు తమ వంతు కృషి గా యువకులు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్, యూత్ సభ్యులు సంతోష్, దుర్గేష్, నరేష్ కుమార్, సురేష్, రమేష్, నర్సింలు, శంకర్. సిద్ధప్ప, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి నీ సన్మానించిన తాత మనవడు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో ఆదివారం నాడు శ్రీ వీరభద్రేశ్వర జాతర మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి మరియు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్ ను అదివారం నాడు రాయికోడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య మరియు మనవడు పండు ప్రేమ్ కుమార్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటమి భయం పట్టుకుంది

బీజేపీఎ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుంది.

రేవంత్ రెడ్డి అసత్యాలు, అబద్దాలు మాట్లాడుతుండు :బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌చంద్రారెడ్డి.

అల్లాదుర్గం,మేజర్‌న్యూస్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటమి భయం పట్టుకుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం అల్లాదుర్గంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి చేసిన వాగ్దానాల్ని నేరవేర్చలేననే భయం పట్టుకుందని ఆరోపించారు. ఇంటలీజెన్స్ సర్వేలో బీజేపీకే మెజార్టీ స్థానాలు వస్తాయని తేలిందని, దీంతో స్వయంగా ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి సర్వే చేయించుకున్నారని ఆ సర్వేలోనూ తమ పార్టీకే మెజార్టీ స్థానాలు వస్తాయని తేలిందన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటీల్ కూడా గెలుస్తున్నట్లు అ సర్వేలో వెల్లడైందని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి ఏదోదో మాట్లాడుతున్నారు. ఎండకు ఆగమైనట్లు.. పూర్తిగా అసత్యాలు, అబద్దాలు మాట్లడుతున్నాడని అరోపించారు. బీఆర్ఎస్ కి అయితే ఒక్క సీటు అయినా గెలుస్తుందో లేదోననే ఆ పార్టీ వాళ్లకే నమ్మకం లేకుండా పోయిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోది మార్చి తొలివారంలోనే రాష్ట్రంలో పర్యటించారని, మరోసారి పర్యటించాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో బీసీ ప్రధానిగా ఉంటే ఓర్వలేక పోతున్నారని అన్నారు. తమ పార్టీనే ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిందని, మధ్యప్రదేశ్‌లో బీసీ ముఖ్యమంత్రి, ఛత్తీస్‌గఢ్‌లో ఎస్టీ ముఖ్యమంత్రిని చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకంగా ఉన్నాయని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కమలం వికసిస్తుందని, మళ్లీ మోది ప్రధాని అవుతారని దీమా వ్యక్తం చేశారు.

మే డే జయప్రదం చేయండి

సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : కార్మిక హక్కుకోసం పోరాడి ప్రాణాలు వదినా మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న మే డే కార్యక్రమంలో ప్రతి ఒక కార్మికుడు తప్పని సరిగా పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల శ్రమని దోచుకుంటున్న పెట్టుబడి దారి వ్యవస్థకి వ్యతిరేకంగా, పనిగంటలు తగ్గించాలని, చికాగో నగరంలో జరిగిన కార్మికులపై ఊచకోతకు కార్మికుల పోరాటాల రోజుగా ప్రపంచ వ్యాప్తంగా మే డే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా అందరూ తప్పని సరిగా పాల్గొని కార్మికుల ఐక్యత చూపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలకు మే డే కార్యక్రమాలకు సంబంధం లేదని ఎన్నికల కమిషన్ నుండి అనుమతులు కూడా తీసుకున్నట్లు తెలిపారు.

ప్రధానమంత్రి మోడీ సభను విజయవంతం చేయాలి..

: పేట మండల బిజెపి అధ్యక్షుడు కోరం విట్టల్

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ఈనెల 30వ తేదీన అల్లాదుర్గంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ అన్నారు.. ఆదివారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆరేపల్లి గ్రామానికి చెందిన దాదాపు 30 మంది యువకులు బిజెపిలో చేరారు.. అనంతరం కోనం విట్టల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా దూసుకుపోతోందని.. మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్నారు.. ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను గెలిపించాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ మంగళి కృష్ణ.. ఆరేపల్లి గ్రామానికి చెందిన అనిల్ రావు శ్రీనివాస్ సుధాకర్ అంజయ్య విజయ్ కుమార్ సాయిలు రామచందర్ సురేందర్ బాబురావు గోపాల్ చందు పాండు శ్రీను శ్రీకాంత్ తదితరులు బిజెపిలో చేరారు...

హనుమాన్ దేవాలయ కమాన్ నిర్మాణానికి భూమి పూజ

గజ్వేల్/ సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని గజ్వేల్ పట్టణ కేంద్రంలోని అంగడిపేట్ హనుమాన్ దేవాలయం కమాన్ నిర్మాణానికి ఆదివారం రోజున మున్సిపల్ చైర్మన్ రాజమౌళి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ ఆశీర్వాదం తో అందరూ బాగుండాలని ఆంగడిపేట్ హనుమాన్ దేవాలయం భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా నిలుస్తున్న దేవాలయానికి ద్వారం (కమాన్) నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు .కమాన్ నిర్మాణ దాతలకు, హనుమాన్ భక్త బృందం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నందు పంతులు ,మురళి మోహన్ శర్మ, నవీన్ పంతులు, విజయ్ పంతులు, కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, నాయకులు కొమురవెల్లి శంకరయ్య, ఎన్ సి. శ్రీను, విజయ్, దుబ్బకుంట లచ్చలు , కైలాస శ్రీనివాస్, గుడాల దామోదర్, గంగిశెట్టి ప్రవీణ్, ప్రభాకర్, బేజుగామ రాము, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ రాష్ట్ర మంజీర రైతు సమైకఖ్య అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీ రాజ్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంట్ ఇండిపెంట్ అభ్యర్థి తెలంగాణ మంజీర రైతు సమైఖ్య రాష్ట్ర అధ్యక్షులు, మరియు వీర శైవ లింగాయత్ లింగబలిజ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదాశివపేటకు చెందిన తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఈ రోజు అన్నారం గ్రామం, దుండిగల్ లో టిఎస్ఐఐటీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మరియు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మరియు పులిమామిడి రాజు సమక్షంలో కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితుడినై పార్టీలో చేరడం జరిగిందని వారు తెలియ జేశారు. వారితో పాటు మంజీర రైతు సమైక్య సభ్యులు మహమ్మద్ జలీల్, పి.వెంకట్రావు పాటిల్, శెట్టి మల్లికార్జున్, పట్లోళ్ల రవీందర్ కండువా కప్పుకొని పార్టీలోకి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట నుండి షజ్జి భాయ్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి అండగా మర్కుక్ నాయకుల జోరు ప్రచారం

మర్కుక్ మేజర్ న్యూస్ : మండలంలోని దామరకుంట గ్రామంలో మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా మార్కుకు మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు మార్కుకు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి మరుకు ఎంపీపీ తాండ పండు గౌడ్ జెడ్పిటిసి ఎంబరిమంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్రెడ్డి ఎంపీటీసీల పూర్వం అధ్యక్షుడు రాజమైన కృష్ణ యాదవ్ నాతో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితమైందని అన్నారు బిజెపి పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజల కోసమే ఒక ఐఏఎస్ పదవిని వదులుకొని మెదక్ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన వెంకట్రాంరెడ్డికి మద్దతుగా ఉండే కారు గుర్తుకు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల బీసీల అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు పత్తి బాబు లక్కాకుల నరేష్ యావగారి సంతోష్ రెడ్డి నాగిరెడ్డి అంజనేయులు యాదవ్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడతాం : మాల సంఘాల జేఏసి

సోమాజిగూడ/ మేజర్ న్యూస్:ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని పరిరక్షించు కునేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం సైనికుల్లా పాటు పడతామని మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ రామచందర్ మాట్లాడారు. గత పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి పార్టీ దేశాన్ని అభివృాఎద్ధి చేయకపోగా ప్రజల మధ్య విద్వేషాలు సృాఎష్టిస్తుందని మండిపడ్డారు. దేశంలో పెరుగుతున్న ధరలు నిరుద్యోగ సమస్య, 2014 ముందు బిజెపి పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రశ్నించకుండా మత విద్వేషాలు నింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళిత బహుజన పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వివాహం అనంతరం గుర్రంపై ఊరేగింపుగా వెళుతున్న దళిత యువకుల్ని సమయంలో అతి దారుణంగా హత్య చేసిన ఘటనలు యావత్ దళిత సమాజం మర్చిపోదని చెప్పారు. 400 సీట్లు గెలిస్తే దేశ రాజ్యాంగాన్ని మారుస్తాం ,మనువాద రాజ్యాంగాన్నీ అమలు పరుస్తామని బహిరంగంగా చేస్తున్న ప్రకటనలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తామని అన్నారు. రాజ్యాంగ వ్యతిరేక శక్తుల ఆట కట్టిద్దాం అత్యుత్తమ రాజ్యాంగ విలువలను కాపాడుకుందాం అంటూ ఆయన పిలువునిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థుల గెలువు కోసం వారి పక్షాన తాము ప్రచారం చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో కన్వీనర్ నల్లోల కనక రాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాల పల్లి రవి , వర్కింగ్ ప్రెసిడెంట్ గుడి మల్లె వినోద్ కుమార్, బరిగేల వెంకట స్వామి ,టి. బాల కృాఎష్ణ , పాలడుగు శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.

ముదిరాజ్ లను బీసీఎలో చేర్చొద్దు

తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ముదిరాజ్ ల పై ప్రేమ ఉంటే వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి కులాభివృాఎద్ధి కి కృాఎషి చేయాలి కానీ వేరే కులాల రిజర్వేషన్ దెబ్బతినేలా నిర్ణయాలు తీసుకోవడం తగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బీసీ ఎ లోని 57 కులాల ప్రతినిధులు కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి మాట్లాడుతూ బీసీ (డి)లో ఉన్న ముదిరాజ్ లను బీసీ(ఎ) లో చేర్చ డానికి తన శాయశక్తులా కృాఎషి చేస్తానని ముఖ్యమంత్రి అనడం తమకు అన్యాయం చేయడమే నని అని వారు వాపోయారు. ఎలక్షన్ కోడ్ ఉన్నా కూడా ముఖ్యమంత్రి ఇలా మాట్లాడటం అన్యాయం అని, బీసీ ఎ లో ఉన్న 57 కులాల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాట వెనక్కి తీసుకోవాలని లేదంటే రానున్న ఎన్నికల్లో 57 కులాల వారు కాంగ్రెస్ కు బుద్ధి చెవుతామన్నారు. ఆ ఆలోచన విరమించక పోతే త్వరలో 57 కులాల నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సదానంద్, బాగయ్య, నరహరి, నర్సింహులు, శివరత్నం స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలకు మేయర్ దంపతులకు ఆహ్వానం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 26వ డివిజన్ కార్పొరేటర్ రాఘవేంద్రరావు ఆదివారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస కాలనీలో శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ సభ్యురాలు వాణీ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీ డివిజన్ ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని శంశిగుడా లోని ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు సమావేశమై కాలనీ సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆదర్శ్ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్స్ త్రాగు నీరు సమస్యలను కార్పొరేటర్ గారి దృాఎష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నివాసాలు పెరిగి డ్రైనేజీ లైన్ చిన్నగా ఉండడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని అతిత్వరలో డ్రైనేజీ లైన్ సెక్షన్ చేయించి పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృాఎషి చేయాలని కాలనీ వారిని కోరారు. కాలనీ వాసులందరు కాంగ్రెస్ పార్టీకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో

యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, భాస్కర్, యాదగిరి, మోజెస్, పి.శ్రీను, సుందర్, ఉప్పలయ్య, బసప్ప మరియు ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి సమస్యలు పరిష్కరిస్తా : కార్పోరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృాఎష్టికి తీసుకొచ్చారు. స్పందించిన వెంటనే కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆదర్శ్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ విషయమై కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, కాలనీలో ఎన్ని మీటర్ల డ్రైనేజీ లైన్ కావాలో ఎస్టిమేషన్ వేసి శాంక్షన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, భాస్కర్, యాదగిరి, మోజెస్, పి.శ్రీను, సుందర్, ఉప్పలయ్య, బసప్ప మరియు ఆదర్శ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజలందరూ టిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారు

కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజలందరూ టిఆర్ఎస్ పాలననే కోరుకుంటున్నారని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఫతే నగర్ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ బలపరిచిన మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ సతీష్ గౌడ్ ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, రాజ్ కుమార్, జహీర్ భాయ్, కన్నయ్య, అశోక్ , ఉమావతి గౌడ్, రహీమ , కుమార్, బాలమణి పాల్గొన్నారు.

గౌరీ సంఘం ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ లోని శ్రీశ్రీశ్రీ ఎర్ర పోచమ్మ ఆలయం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు నిర్వహిస్తున్న నూకాంబిక అమ్మవారి బోనాల ఉత్సవానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృాఎష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, జి.ప్రభాకర్, భాస్కర్, యాదగిరి, మోజెస్,శ్రీధర్, సంతోష్ బిరాదర్, ఉమేష్, కె.కిషోర్, శ్రీనివాసరావు, గణేష్, ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'గురు బ్రహ్మ..గురు విష్ణు'...నృత్యగురువు ఆర్.ప్రసన్నారాణి!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రముఖ కూచిపూడి నృత్యగురువు డాక్టర్ ఆర్.ప్రసన్నారాణి(కూచిపూడి హెచ్ఓడీ,శ్రీత్యాగరాయగమ్యూజిక్,డ్యాన్స్ కాలేజీ రాంకోఠి) పుట్టినరోజు వేడుకలు శిల్పారామంలో ఘనంగా జరిగాయి. గురువు పూర్వ,వర్ధమాన విద్యార్థులు పాల్గొన్నారు.అష్టల క్ష్మీస్తోత్రం–నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నందిని(విష్ణుమూర్తి),ఖుషీ(లక్ష్మీదేవి), డా.ఝాన్సీరామ్,డా.కృష్ణకుమారి,డా.ప్రవీణ, డా,మనస్విత, చైల్డ్ సైకాలజిస్టు టీవీశిరీష,లాయర్ సులోచన, శ్రీజ–అష్టలక్ష్మీ లుగా ఈ నృత్యప్రదర్శన మనోహరంగా సాగింది.నృత్యగురువు ఆర్.ప్రసన్నా రాణి -ధనలక్ష్మి అవతార ప్రదర్శనలో ప్రత్యేక ఆక ర్షణగా నిలిచారు.

యాకుత్‌పురా నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన కాంగ్రెస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్..

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్ ఆదివారం యాకుత్‌పురా నియోజకవర్గంలోని బడా బజార్‌లో పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి ఎన్నికల పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులనుకల్సి పాత బస్తీ అన్నింటా అభివృద్ధి చెందాలన్న నిరుద్యోగ సమస్య,విద్యా,వైద్య ఆరోగ్యం,ఉపాధి, విద్యుత్,డ్రైనేజీ,రోడ్లు తదితర సమస్యలు తీరాలంటే హస్తం గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ పాదయాత్రలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి శుభకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్.నేత కొమ్ముల నరేందర్.....



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః బి.ఆర్.ఎస్. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి,బి. ఆర్.ఎస్.వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్.ను మర్యాద పూర్వకంగా బి.ఆర్.ఎస్.రాష్ట్ర నే, బాబూ జగ్జీవన్ రామ్ ఏడ్యుకేషనల్ సోసైటీ చైర్మన్ కొమ్ముల నరేందర్‌కల్సి పార్టీ ఆవిర్భావ శుభకాంక్షలు తెలిపారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.

పరిగి సమస్యల పరిష్కారం కొండాకే సాధ్యం : కొండా సంగీతారెడ్డి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : పరిగి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే సత్తా చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆదివారం పరిగి నియోజకవర్గంలోని ఇబ్రహీంపూర్, గడి సింగాపూర్ గ్రామాలతో పాటూ పరిగి టౌన్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో ప్రజలు సరైన రోడ్లు, సౌకర్యాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా గ్రామాల్లో అర్హులకు పెన్షన్లు, పక్కా గృహాలు అందాల్సి ఉందని ఆమె చెప్పారు. వారందరి సమస్యలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా పరిష్కరిస్తారని ఆమె హామీ ఇచ్చారు. బీజేపీలోకి భారీగా చేరికలుసార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంగా భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు నమోదవుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరుతున్నారు. ఆదివారం పరిగి నియోజకవర్గంలో కొండా సంగీతారెడ్డి పర్యటిస్తున్న తరుణంలో వందలాదిమంది యువకులు, మహిళలు తరలివచ్చి భారతీయ జనతా పార్టీలో చేశారు. వారికి ఆమె కాషాయ కండువాలు కప్పి బీజేపీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా నరేంద్రమోదీకి అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆహ్లాదం, వినోదం, విజ్ఞానం కలగలిసిందే ఆక్వా టన్నెల్ ఎగ్జిబిషన్ : నిర్వాహకుడు రాజశేఖర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కొత్త అందాలతో వినోదం, వినోదంతో పాటు విజ్ఞానం, విజ్ఞానంతో పాటు ఆహ్లాదం కలగలిసిందే కూకట్ పల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆక్వా టన్నెల్ ఎగ్జిబిషన్ 2024 అని నిర్వాహకుడు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త కొత్త వైరైటీలతో కూకట్ పల్లి మెట్రో సమీపంలోని హెచ్ఎండిఏ ట్రక్ పార్కింగ్ మైదానంలో గత మంగళవారం నుండి మొదలైన ఆక్వా టన్నెల్ ఎగ్జిబిషన్ 2024. పిల్లలను, పెద్దలను ఎంతో ఆకట్టుకుంటుందని తెలిపారు

నగరంలో మొట్టమొదటిసారిగా ఎగ్జిబిషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అండర్ వాటర్ టన్నెల్ 'స్కూబా డైవింగ్' ఈ ఎగ్జిబిషన్ ప్రత్యేకత అని తెలిపారు. మొట్టమొదటి సారిగా హైదరాబాద్ నగర వాసులకు, వేసవి సెలవుల్లో చిన్నారులకు 60 రోజుల పాటు ఈ అండర్ వాటర్ టన్నెల్ ఎక్స్ పో 'స్కూబా డైవింగ్' అలరించనుందనీ అన్నారు. ఇందులో 600 రకాలకు పైగా చేపలు, స్టార్ ఫిష్, గోల్డ్ ఫిష్, ఎలక్ట్రిక్ ఈల్, అమెజాన్ నదిలో మాత్రమే లభించే అలిగేటర్ ఫిష్ వంటి ఎన్నో రకాల చేపలు, ఇతర సముద్ర జీవాలు సందర్శకులకు ఒక మధురానభూతి ఇవ్వనుందనీ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ అనందించేలా 'స్కూబా డైవింగ్', షాపింగ్, అమ్యూజ్మెంట్ పార్కు, ఫుడ్ కోర్టు, దేశంలోని అన్ని రాష్ట్రాల హ్యాండిక్రాఫ్ట్, చేనేతలతో ప్రత్యేక వస్తువులు ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లోని ప్రత్యేకం 'స్కూబా డ్రైవ్' చేయాలనుకునేవారు ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు వచ్చి నిర్వాహకులను సంప్రదించాలని రాజశేఖర్ రెడ్డి తెలిపారు.



నోటి క్యాన్సర్ చికిత్స కాన్ఫరెన్స్ నిర్వహించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ లోని హెడ్ నెక్ విభాగం నోటి క్యాన్సర్ పై ఓరల్ క్యాన్సర్ సిఎంఇ 2024 – అడ్వాన్సింగ్ నాలెడ్జ్ అండ్ ప్రాక్టీస్ పేరుతో ఒక రోజు కాన్ఫరెన్స్ నిర్వహించారు. హాస్పిటల్ ఆడిటోరియంలో జరిగిన ఒక రోజు కాన్ఫరెన్స్ లో హెడ్ నెక్ ఆంకాలజీ కి చెందిన పలువురు వైద్య నిపుణులు, రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన వైద్యులు, వైద్య విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నోటి క్యాన్సర్ కు సంబంధించిన పలు కీలకాంశాలు, చికిత్సలో అందుబాటులోనికి వచ్చిన ఆధునిక వైద్య సదుపాయాలు, చికిత్సా విధానాలు వంటి వాటిపై చర్య జరపడంతో పాటూ నానాటికీ పెరుగుతున్న నోటి క్యాన్సర్ ను అరికట్టడానికి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై కూడా చర్చించడం జరిగింది.డా. టి యస్ రావు, మెడికల్ డైరెక్టర్, డా. యల్ యం చంద్ర శేఖర రావు, హెడ్ నెక్ ఆంకాలజీ విభాగం, డా. హేమంత్ నెమాడె, కన్సల్టెంట్, హెడ్ నెక్ ఆంకాలజీ విభాగం నేతృత్వంలో జరిగిన ఒక రోజు కాన్ఫరెన్స్ రెండు తెలుగు రాష్ట్రాలలో నానాటీ కీ ఎక్కువ అవుతున్న నోటి క్యాన్సర్ పై పోరు సల్పడంలో ముందడుగు వేయడంలో కీలక పాత్ర పోషించనుంది. డా. పట్టతెయిల్ అరుణ్, డైరెక్టర్, టాటా మెడికల్ సెంటర్, కలకత్తా మరియు డా. విశాల్ రావు, హెచ్ సి జి క్యాన్సర్ సెంటర్, బెంగళూరు తో పాటూ పలువురు ప్రఖ్యాత నోటి క్యాన్సర్ నిపుణులు, క్యాన్సర్ వైద్య నిపుణులు పలు అంశాలపై ప్రసంగించారు.

గడప గడపకు బిజెపి ఎన్నికల ప్రచారం

కర్మన్ ఘూట్, మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలువు కోసం చంపాపేట్ డివిజన్ కర్మన్ ఘూట్ ఓల్డ్ విలేజ్, శుభోదయ కాలనీలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఈటల రాజేందర్ గారిని గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరోమారు నరేంద్ర మోదీ ని ప్రధానిగా చూడాలని, బీజేపీ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని , ప్రజలు బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్నారని మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని భారీ మెజారిటీ తో గెలుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, పాలెం శ్రీకాంత్ గౌడ్, పాముల మల్లేష్, కోయిలకొండ దేవరాజ్, కోయిలకొండ సందీప్, శ్రీధర్ గౌడ్, వనం గిరి, శ్రీధర్ గౌడ్, శ్యాం ప్రసాద్, వెంకటేష్ గౌడ్, రాజేందర్ గౌడ్, మహేష్ గౌడ్, సిల్వర్ మల్లేష్, కోయిలకొండ సాయి, కోయిలకొండ శివ, స్వామి గౌడ్, సిల్వర్ శివ, బసంత్, నితిన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రచారం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని 4వ మరియు 7వ ఫేస్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.... మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని అందుకునే ఇక్కడ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి డివిజన్ రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత తమదని ఈ సందర్భంగా అన్నారు.. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కట్టా నరసింగ రావు, రామయ్య, గణేష్ నాయక్, చావా రవి, రాకేష్ రెడ్డి, త్రినాథ్, సాంబశివరావు, చిక్కం వంశీ, ప్రతాప్, హరిబాబు, గిరి యాదవ్, రాజు, ప్రేమానంద్ గౌడ్, ప్రభాకర్, జనార్ధన్ రాజు, రాజా వెంకటరావు, శ్రీరామ్మూర్తి, ఉన్నం శ్రీను, ఆనంద్, ఏసుబాబు, రాములు, అర్జున్ రావు, శ్రీను, పి శ్రీను, ప్రసాద్, భవాని, లత, మల్లికాంబ, విజయ, హేమ, కృష్ణకుమారి, పద్మా రెడ్డి, పద్మావతి, సుబ్బలక్ష్మి, కుమారి, సుకన్య, సంగీత, బేగం, స్వరూప, జాన్ బీ, నగీన, సైరాబాను, వెంకటలక్ష్మి, కాంతమ్మ, లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గడ్డిఅన్నారం డివిజన్‌లో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన మధు యాష్కి గౌడ్

కర్మన్ ఘూట్ ,మేజర్ న్యూస్ ;పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో సరస్వతి నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన డివిజన్ ఎన్నికల కార్యాలయాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ఆదివారం ఉదయం ప్రారంభించారు. పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని, ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఓటును అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమానికి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఎస్వీ కృష్ణ ప్రసాద్ , లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ , ఆర్ అండ్ డి కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి , టీపీసీసీ ప్రతినిధి గజ్జి భాస్కర్ యాదవ్, వజీర్ ప్రకాష్ గౌడ్ , తులసి శ్రీనివాస్ , సునీల్ బాబు , మహిళా అధ్యక్షులు శశికళ , మాజీ కౌన్సిలర్ ప్రేమ్ నాథ్ గౌడ్ , మేల్లం శ్రీనివాస్ , బజాల శ్రీనివాస్ , మహేష్, గోవర్ధన్, సేవాదళ్ నాయకులు మరియు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం.. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువుకై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదేశానుసారం డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి , గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి వెంకటేశ్వర్ నగర్ కాలనీ 35 బ్లాక్ లో గడపగడపకు వెళ్లి కరపత్రం అందజేసి కారు గుర్తుపై ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వెంకట్ రామ్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తాం

–కొండపాక మండలం ముదిరాజ్ సంఘం

కొండపాక, మేజర్ న్యూస్... కొండపాక మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిగ్ర రాజు ముదిరాజ్ అధ్యక్షతన మండల స్థాయి ముదిరాజ్ సంఘం ప్రతినిధుల సమావేశం మర్పడగ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముదిరాజ్ మహా సభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. గత కెసిఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. వెంకట్రాంరెడ్డి మెదక్ జిల్లా ప్రజలకు సుపరిచితులైన, మంచి మనసున్న కష్టపడే వక్తిగా గుర్తింపు తెచ్చుకున్నదన్నారు. అలంటి వ్యక్తి మన ఎంపీ అయితే బాగుంటుందని స్పష్టం చేశారు. ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగరులో అయన శ్రమ ఉన్నదని కొనియాడారు. గజ్వేల్ అభివృద్ధిలో తన పాత్ర ఉన్నదని పేర్కొన్నారు. వెంకటరామిరెడ్డికి సంపూర్ణ మద్దతు తెలపాలి అని చెప్పారు. ఈ సందర్భంగా కొండపాక మండలం ముదిరాజ్ సంఘం నాయకులు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కొండపాక మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిగ్ర రాజు ముదిరాజ్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కి పూర్తి మద్దతు ప్రకటించారు. మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో పనిచేస్తామన్నారు. వెంకటరామిరెడ్డి ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడారు. మెదక్ లో విజయం సాధించిన అనంతరం 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి దాని ద్వారా పేద విద్యార్థులకు విద్య కోసం సహాయం చేస్తానని తెలియజేశారు. నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ఒక రూపాయికే ఆ ఫంక్షన్ హాల్లో పేద కుటుంబాలకు పెళ్లిళ్లు చేసుకోవడానికి అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి హరీష్ రావు ఫోన్లో మాట్లాడుతూ...పార్టీకి కష్ట కాలంలో మోసం చేసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయిన నాయకులకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. నమ్మకద్రోహం చేసిన వారిని క్షమించేది లేదని అన్నారు. తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న కొండపాక మండలం ముదిరాజ్ సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మళ్లీ మన పార్టీ అధికారంలోకి వస్తుంది... అని నాయకులకు ధీమా వ్యక్తం

చేశారు... ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు... క్యాసాని జ్ఞానేశ్వర్ కు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ అవకాశం ఇచ్చిందని... ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులకు తెలియజేశారు... ముదిరాజులకు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో.... మర్పెడగ గ్రామంలో కొండపాక మండలం ముదిరాజ్ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సంఘం నాయకులందరూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గారికి పూర్తి మద్దతు ప్రకటించారు... అదేవిధంగా మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారు మరియు వెంకటరామిరెడ్డి గారు ముదిరాజ్ సంఘం నాయకులతో ఫోన్లో మాట్లాడి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది...సంఘం నాయకులతో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి ఫోన్లో మాట్లాడి వారందరికీ గెలిచినంక 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి దాని ద్వారా పేద విద్యార్థులకు విద్య కోసం సహాయం చేస్తానని తెలియజేశారు అదేవిధంగా నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ఒక రూపాయికే ఆ ఫంక్షన్ హాల్లో పేద కుటుంబాలకు పెళ్లిళ్లు చేసుకోవడానికి అందుబాటులోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు.... అదేవిధంగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు ఫోన్ లో మాట్లాడుతూ కొండపాక మండలంలో బడా నాయకులు పార్టీకి కష్ట కాలంలో మోసం చేసి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు... అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని... నమ్మకద్రోహం చేసిన వారిని క్షమించేది లేదని... తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదు... కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న కొండపాక మండలం ముదిరాజ్ సోదరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నీలా వెంకటేష్ సున్నం భాస్కర్ స్వామి రాజు శ్రీనివాస్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పై నిఘా

- ఇతరుల గురించి అనుచిత పోస్టింగ్ లు పెడితే చర్యలు
- మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షణ
- జిల్లా ఎస్.పి డా..బి.బాలస్వామి ఐ.పి.ఎస్.

మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; ఆదివారం నాడు మెదక్ జిల్లా ఎస్.పి డా. .బి.బాలస్వామి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళిని జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సోషల్ మీడియా సైట్ల పై ప్రత్యేక నిఘా ఉంచాం, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలి జిల్లా ఎస్.పి డా. .బి.బాలస్వామి ఐ.పి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, పోలీసు శాఖ అధ్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్ లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాము అని అన్నారు. ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి సోషల్ మీడియా అయిన వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ మొదలగు వాటిలో అనుచితమైన వాఖ్యలు, అనుచిత పోస్టింగ్ లు పెడితే అలాంటి వారి ఎలక్ట్రానిక్ డివైజ్ లు సీజ్ చేసి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని దృష్టి లో ఉంచుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.

వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సిరూర్ గ్రామ యువజన కాంగ్రెస్ అద్యక్షుడు సందీప్ వివాహ వేడుక ఆదివారం నాడు ముంగి ఫంక్షన్ హాల్ లో రంగ రంగ వైభవంగా జరిగింది ఈయొక్క వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అనంతరం ఏర్పాటుచేసిన విందు భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈయొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు అంజయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షుడు సయ్యద్ బాసిద్ పటేల్, వాజిద్ పటేల్, అంబదాస్, ఖదీర్, శ్రీకాంత్, రమేష్, సంజీవులు, మరియు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బేతాళ స్వామికి ఎడ్ల బండ్ల ప్రదక్షణ

అల్లాదుర్గం, మేజర్ న్యూస్: ఉమ్మడి మెదక్ జిల్లాలోనీ ప్రసిద్ధి గాంచిన భూత ప్రేత పిశాచాలకు అధిపతి అయిన బేతాళ స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం బేతాళ స్వామికి ప్రధాన ఘట్టమైన ఎడ్ల బండ్ల ప్రదక్షణలు ఘనంగా జరిగాయి. అల్లాదుర్గం, రెడ్డిపల్లి, చేవెళ్ల, అప్పాజీపల్లి, గొర్రెకల్, బహిరందిబ్బ తదితర గ్రామాల భక్తులు ఎడ్ల బండ్లను అందంగా అలంకరించి ఆట పాటలతో, డప్పు చప్పుల్ల మధ్య పునకాలతో ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు. ఈ జాతర ఉత్సవాలకు జిల్లా నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతర ఉత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్, ఎంపీపీ ఈర్ల అనిల్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో కొనసాగింది.

బేతాళ స్వామిని దర్శించుకున్న గాలి అనిల్ కుమార్

జాతరలో భాగంగా జహీరాబాద్ పార్లమెంటరీ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ జాతర ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జైపాల్ రెడ్డి, కాశినాథ్, మాజీ సర్పంచ్ అంజి యాదవ్, సూర్యకుమార్ తదతరులు పాల్గొన్నారు.

రఘునందనా నీ ఓటమి కోసమే పని చేస్తాం

మిరుదొడ్డి ,మేజర్ న్యూస్ : రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ఓటమే లక్ష్యంగా పని చేస్తామంటూ పలువురు రహస్య సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నట్లు తెలుస్తోంది.మోడీ అంటే అభిమానమే కాని అభ్యర్తి వైఖరిని తప్పుపడుతూ స్వయాన స్వంత పార్టీ కార్యకర్తలు, నాయకులు బీజేపీ అభ్యర్తే ఓటమిగా తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నట్లు సమాచారం.నలుగురికీ అవసరపడని నాయకుడు ప్రజాప్రతినిధి ఎలా అవుతాడనే విమర్శలు సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది.ఒంటరి పోకడ పోతే తగిన గుణపాఠం చెప్పక తప్పదనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.రాజకీయనాయకులు ప్రజల కోసం పని చేయాలి కాని స్వప్రయోజకాలకు పాల్పడే నాయకుడు ఎవరైనా ఇదే పరిస్థితి ఉంటుందనే చర్చ సాగుతోంది. దుబ్బాక ఎమ్మెల్యే గా పదవిలో ఉన్నపుడు సి ఎం ఆర్ ఎఫ్ చెక్ లు వస్తె తన కార్యాలయంలో ఉంచుకొని చెక్ రాలేదంటూ జనాలను పిచ్చోలను చేశావు మరచి పోలేదు అంటూ ఆరోపణలు వస్తున్నాయి. మాములు ప్రజలు నీ గెలుపు కోసం కృషి చేస్తే నీవు చేసిన మేలు ఇదేనా అంటూ తీవ్రంగా మండి పడుతున్నారు.ఆపదలో ఓదార్చవు, సంపదలో పలకరించవు నీ గెలుపు కోసం పని చేస్తే మాకు వచ్చేది ఏమునీదంటూ ప్రశ్నిస్తున్నారు.స్వంత పార్టీ కార్యకర్తలు, నాయకులు కండువాలను , జెండాలను పక్కన పెట్టలేక , పార్టీని వీడ లేక పార్టీలోనే ఉంటూ బీజేపీ అభ్యర్థి ఓటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అభ్యర్థి వైఖరి మార్చుకొని కీ ఓటర్లను, కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేస్తూ పని చేస్తే గెలుపుకు అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.